మైనింగ్ పర్మిషన్ పేరుతో అక్రమ మట్టి దందా



3 లో


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 29 మే , 2024 | పేజీలు : 04


# సిగ్నల్ రాదు.. హలో హలో లేదు



రీఛార్జి చేసుడే కానీ రింగుల సప్పుడు లేదు

లేక లేక టవరేశారు... సిగ్నల్స్ మరిశారు

4 గ్రామాలకు సెల్ఫోన్ వాడకాలు సేవలో లేవు

ఎంఎల్ఏ చొరవ చూపాలని గ్రామస్తులు వేడుకోలు

**ప్రజాపక్షం/చిట్యాల :** మండలంలోని అందుకు తండా, కురుమ పల్లి, వెంచ రామి, చైన్ పాక గ్రామాలలో గతంలో నుండి మండలానికి మారుమూల గ్రామాలుగా పిలువబడే ఈ నాలుగు గ్రామాలలో సెల్ ఫోన్లు మొదలైనప్పటి నుండి సిగ్నల్స్ చక్కగా రాకపోవడం సెల్ వాడకాలు అందుబాటులో లేకపోవడం ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు ఎన్నో ఏండ్ల నుండి ఆ గ్రామాల పరిస్థితి అట్లనే ఉన్నది బిఆర్ఎస్ ప్రభుత్వంలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ దగ్గరకు గ్రామస్తులు వెళ్లి మా నాలుగు గ్రామాలకు ఎలాంటి నెట్వర్క్ సిగ్నల్స్ రావడం లేదని, సెల్ ఫోన్లు వాడకాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలుపగా ఎంపీ స్పందించి, బిఎస్ఎన్ఎల్ టవర్ పునాదులు వేశారు. తాబేలు నడక నడిచినట్టు నెమ్మది నెమ్మదిగా సంవత్సరాల తరబడి నిర్మించినప్పటికీ సిగ్నల్స్ పాయింట్ ఏర్పాటు చేయక వినియోగంలోకి రాలేదు, ఎన్నిసార్లు నెట్వర్క్ యజమాన్యానికి విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ ఫోన్లో రీఛార్జ్ చేసుకొనుడె కానీ రింగుల సప్పుడు మాత్రం లేవని ఒకవేళ రింగ్ అయినప్పటికీ ప్రాబ్లంతో డాబాల పైకి ఎక్కడం, ఊరికి కిలోమీటర్ దూరం పోయి ఎత్తయిన ప్రదేశాన నిలబడడం అప్పటికి సిగ్నల్స్ రాక హలో హలో హలో అంటూ నెత్తిగోకోవడం, జుట్టు పీక్కోవడం తప్ప చేసేది ఏమీ లేక,సమాచారాలు అందక విద్యా పరంగా గాని, వైద్య పరంగా గాని విద్యార్థులు,గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి దౌర్భాగ్యంతో కొంతమంది విద్యార్థులు స్వగ్రామాలకు రావాలంటే మక్కువ చూపడం లేదని అక్కడ ఉంటే తల్లిదండ్రులకు పిల్లల బాగోగులు తెలియడం లేదని, ఇటువైపు ఎవరైనా బంధువులు రావాలంటే కూడా ఇంత ఆధునిక హంగులతో కూడిన ప్రపంచంలో కూడా మీకు ఇంత అజ్ఞాతంలో ఉంటున్నారని ప్రశ్నిస్తున్నారని మా బాధ ఎవరు పట్టించుకుంటలేరని ఇప్పటికైనా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పందించి మా నాలుగు గ్రామాలకు నిర్మించబడ్డ నెట్వర్క్ టవర్కు సిగ్నల్స్ ఏర్పాటు చేయించి ఈ గ్రామాల ప్రజల హలో హలో సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎంఎల్ఏ జిఎస్ఆర్ ను ప్రజలు కోరారు.

గ్రామాల మాజీ తాజా సర్పంచులు సిద్ధంకి భాస్కర్,కచ్చు మల్లేష్, లు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఎందరో రాజకీయ పెద్దలను కలిసినప్పటికీ బిఎస్ఎన్ఎల్ సెల్ఫోన్ సిగ్నల్ టవర్ నిర్మించి సిగ్నల్స్ పెట్టక గాలికి వదిలేసారని, ఈ సెల్ఫోన్ టవర్ సమస్య తో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇప్పటికైనా భూపాలపల్లి ఎంఎల్ఏ బిఎస్ఎన్ఎల్ యాజమాన్యంతో మాట్లాడి హలో హలో సమస్య నుండి విముక్తి పొందే విధంగా నెట్వర్క్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు ఎంఎల్ఏను కోరారు.

# కాంబోడియాలో బయ్యారం యువకుడికి చిత్రహింసలు



ఉపాధి కోసం వెళ్లిన యువకుడి కష్టాలు

వీడియో విడుదల చేసిన మున్సిఫ్ ప్రకాశ్

పోలీసుల రంగప్రవేశం..

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** ఉపాధి కోసం ఓ ఏజెన్సీని నమ్ముకుంటే వారు అస్ట్రేలియా తీసుకెల్తామని నమ్మించి కాంబోడియా దేశంలో వదిలివేశారని. అక్కడ తనకు మూడు రోజులకోసారి తిండి పెడుతున్నారని, మత్తు ఇంజక్షన్లు వేస్తూ. బెల్టుతో కోడుతూ షాక్ ట్రీట్మెంట్ ఇస్తున్నారని మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోత్తపేటకు చెందిన మున్సిఫ్ ప్రకాశ్ అనే యువకుడు సెల్ఫీ వీడియోను విడుదల చేయడం జిల్లాలో సంచలనం సృష్టించింది. ఈ సెల్ఫీ వీడియా కాంబోడియా పోలీసులకు చేరడంతో వారు అక్కడ మూడు రోజుల క్రితం ప్రకాశ్ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. తనను ఆదుకోవాలని, తనను తక్షణమే ఇండియాకు తీసుకురావడానికి ప్రయత్నాలు చేపట్టాలని సెల్ఫీ వీడియా ద్వారా ప్రకాశ్ ఇండియన్ ఎంబసీ అధికారులను వేడుకుంటున్నారు ప్రకాశ్. పూర్తి వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మున్సిఫ్ ప్రకాశ్ గత ఆరు సంసత్సరాల క్రీతం ఉపాధి కోసం హైదరాబాదుకు వెళ్లాడు. అక్కడ పరిచయమైన వ్యక్తులతో ఓ ఏజెన్సీ ద్వారా అస్ట్రేలియాలో ఉద్యోగాలు ఉన్నాయని సమాచారం తెలుసుకున్నాడు. అక్కడికి ఉపాధి కోసం వెళ్లేందుకు ప్రకాశ్ సిద్ధమైయ్యారు. ఏజెన్సీ వారు అతన్ని అక్కడికి పంపించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పి మూడు నెలల క్రితం ఇండియా నుంచి బ్యాంకాంగ్కు ఆ తర్వాత కాంబోడియాకు తీసుకెల్లి అక్కడ వదిలేశారని ప్రకాశ్ వీడియోలో పేర్కొన్నారు. అక్కడ తనకు మత్తు ఇంజక్షన్లు ఇస్తూ, షాక్ ట్రీట్మెంట్ చేస్తూ, బెల్టుతో కొడుతూ, మూడు రోజులకోసారి మాత్రమే తిండి పెడుతూ చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా గత 15 రోజులుగా తనను ఇలా వేధింపులకు గురిచేస్తున్నారని బాధితుడు వీడియా ద్వారా వెల్లడించారు. తాను తట్టుకోలేక పోతున్నానంటూ కుటుంబసభ్యులకు కూడా ఫోన్ ద్వారా సమాచారం అందించారని బంధువులు తెలుపుతున్నారు. తనతో పాటు మహిళలు కూడా ఉన్నారని, ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని భయందోళనతో తనకు బతుకు మీద నమ్మకం లేదంటూ రోదిస్తూ ఆ వీడియాలో తన ఆవేధనను వెలిబుచ్చాడు. ప్రకాశ్ను తక్షణమే ఇండియాకు తీసుకువచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రకాశ్ కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు.

ప్రకాశ్ ఎక్కడున్నడో తెలియని అయోపరిస్థితి నెలకొందని అతని బంధువులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మానవ అక్రమ రవాణా ముఠా పనే అయ్యి ఉంటుందని భావిస్తున్నారు. ఈ మేరకు ప్రకాశ్ ఏ ఏజెన్సీని ఆశ్రయించారు. అతన్ని ఏ దేశానికి తీసుకెళ్లారు.. కాంబోడియాలో ఎందుకు వదిలివేయాల్సి వచ్చిందనే విషయం పోలీసులు సమగ్రంగా విచారణ జరిపితే అన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని కొత్తపేట గ్రామస్తులు భావిస్తున్నారు. మానవ అక్రమ రవాణా ముఠాల పనే అయిఉంటుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కొంబోడియాలోని ఎంబసీని కూడా సంప్రదించి అక్కడ అసలు ఏం జరిగిందోననే విషయం

వివరాలు 03లో...

# సాగుకు సన్నద్ధం

2,48,270 25 సాగుకు ప్రణాళికలు

పత్తి, మిర్చి, వరికి ప్రాధాన్యం

పంటలకు అనుగుణంగా ఎరువులు, విత్తనాలు

అవగాహన సదస్సులు కరువు





**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** వానాకాలం సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఈ సారి వానాకాలంలో 2,48,270 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతాయని జిల్లా వ్యవ సాయ శాఖ అధికారులు అంచనా వేశారు. పత్తి, మిర్చి, వరికి ప్రాధాన్యత ఇచ్చారు. పంటల అంచనాకు అనుగుణంగా విత్తనాలు, ఎరువు లకు సంబంధించి ప్రభుత్వానికి నివేదికలు పం పించినట్లు అధికారులు తెలిపారు.జిల్లాలో గతేడాది 91,510 ఎకరాల్లో పత్తి, 24,360 ఎకరాల్లో మిర్చి పంటలు సాగు చేశారు. ఈ ఏడాది 1,01,500 ఎకరాల్లో పత్తి, 25,800 ఎకరాల్లో మిర్చి సాగుకు అధికారులు అంచనా వేశారు. అందుకు అనుగుణంగా పత్తి విత్తనాల ప్యాకెట్లను ప్రైవేట్ డీలర్ల వద్ద అం దుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోను న్నారు. ఈ ఏడాది మొదట్లో మిర్చితో పాటు పత్తికి అనుకూలమైన ధర పలికింది. పెద్దమొ త్తంలో లాభాలు రాకపోయినా పెట్టుబడి మాత్రం వస్తుందనే నమ్మకంతోనే రైతులు ఈ పంటలవైపు మొగ్గు చూపుతున్నారు.

## ఎరువులు, విత్తనాల అంచనా

జిల్లాలో 2,48,270 ఎకరాల సాగుకు గాను 36,203 టన్నుల యూరియా, 11,511 టన్నుల డీఏపీ, 11,511 టన్నుల కాంప్లెక్స్ ఎరువులతో పాటు 6,444 టన్నుల పొటాష్ అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. సాగుకు వరి, పత్తి తదితర విత్తనాలను డిమాండ్ మేర సరఫరా చేస్తామని అధికారులు చెపుతున్నారు. 2,29,470 క్వింటాల విత్తనాలు కావాల్సి ఉండగా 10,556 క్వింటాల విత్తనాలు రైతుల దగ్గర ఉన్నాయని, 2,18,913 క్విం టాలు కావాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఒకపక్క రైతులు విత్తనాల కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

## చిరుధాన్యాలకు ప్రాధాన్యం ఏది

జిల్లాలో చిరుధాన్యాలు, రాగులు, సజ్జలు జిల్లా లో పండించడం లేదు. ఐదేళ్ల క్రితం మొగుళ్లపల్లి, చిట్యాల మండలాల్లో ఆత్మ పథకం ద్వారా పరిమితంగా రైతులు సజ్జలు, కొర్రలు పండిం చారు. ఈ సారి చిరుధాన్య పంటలకు ప్రాధాన్యం లేనట్లే ఉంది.

## అవగాహన కార్యక్రమాలేవి..

నాసిరకం విత్తనాలు, సేంద్రియ వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రల పేరిట గతంలో మే నెలలో రైతులకు వ్యవసాయ అధికారులు గ్రామాల్లోకి వెళ్లి అవగాహన కల్పించేవారు. నాలుగేళ్లుగా అవగహన కల్పించడం లేదు.

## విత్తనాలు, ఎరువులు సిద్ధం

విత్తనాలు, ఎరువులు డిమాండ్ మేర సరఫరా చేయడానికి చర్యలు తీసు కుంటాం. రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమ త్తంగా ఉండాలి. లైసెన్స్ ఉన్న షాపుల్లో మాత్రమే విత్తనాలు, ఎరువులు, మందులు కోనుగోలు చేయాలి. భూసారాన్ని పెంచుకునేందుకు వీలుగా జీలుగ విత్తనాలు జిల్లావ్యాప్తంగా మండల కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. రైతులు జీలుగ విత్తనాలను చల్లి భూసారాన్ని పెంచుకునే విధంగా చర్యలు చేపట్టాలి.

## ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



**ప్రజాపక్షం/దుబ్బాక :** దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని తొగుట మండలంలోని ఫర్టిలైజర్ షాపులను అగ్రికల్చర్ అధికారులతో కలిసి మంగళవారం తొగుట ఎస్సై లింగం ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వర్ష కాలంలో కల్తీ విత్తనాలు, డేట్ అయిపోయిన విత్తనాలు అమ్మకుండా, షాపులలో నిల్వ ఉన్న పరిశీలించారు. రైతులను మోసం చేయకుండా మంచి విత్తనాలను అమ్మాలని షాపు నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు తదితరులు ఉన్నారు.

రైటప్:28డిబికె02, తొగుటలో ఫరిలైజర్ షాపులో తనిఖీ చేస్తున్న ఎస్సై

## హనుమాన్ స్వాములకు అన్నదానం



**ప్రజాపక్ష/వేలేరు :** హనుమాన్ దీక్షభూని హనుమాన్‌స్వామిమాల ధరించిన హనుమాన్ మాలదారులకు వేలేరు మండకేంద్రంలో ఎంపిటిసి ఇట్టబోయిన సంధ్యభూపతిరాజు దంపతులు మంగళవారం తననివాసంలో అర్చకులు వీరన్న ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ సంపూర్ణ ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి దాదాపుగా 200 మంది స్వాములకు మహాన్నదానం చేయగా హనుమాన్ స్వాములు భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో పూజాకార్యక్రమంలో పాల్గొని అనంతరం భిక్ష చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సంధ్యభూపతిరాజు, వెంకటలక్ష్మి వెంకటయ్య, హనుమాన్ స్వాములు అర్చకులు వీరన్న, ఇట్టబోయిన మహిపాల్, కన్నెబోయిన నాగరాజు, సూత్రపు రాజు, వరికోలు చంద్రమౌళి, దబ్బెట సాంబ రాజు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి భక్తులతో మహాయజ్ఞం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండలంలోని తిమ్మం పేట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీఆంజనేయస్వామి గుడి వద్ద హనుమాన్ మాలాదారులు మహాయజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పూజారి పుణ్యమూర్తి వర్మ ఆధ్వర్యంలో చేపట్టగా మండల వ్యాప్తంగా హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదుపరి దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి కృపను పొందారు. ఈ కార్యక్రమంలో స్వాములు గాదె వెంకన్న, కోట గణేష్, బుంగాని రాజు, మోడం అరవింద్, పులిగిల్ల రవి, గాదె పరమేష్, మోడం సందీప్, పులిగిల్ల రాకేష్, సిరికొండ రాజు, మండ ఎల్లస్వామి, నర్సింగోజు బ్రహ్మం, నర్సింగోజు స్వామి, తాళ్ల పెళ్లి మహేష్, మండల ప్రభాకర్, మల్లం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ గడ్డ బిఆర్ఎస్ అడ్డ



**ప్రజాపక్షం/కొడిపల్లి :** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి 2 లక్షల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని బిఆర్ఎస్ జిల్లా నాయకులు అల్మాయపేట ఎల్లం తెలిపారు. మంగళవారం రోజు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు లక్షల మెజారిటీతో మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం సాధిస్తారని, 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు పై చదువులకు ఖర్చు చేయడం జరుగుతుందని పేదింటి ఆడపిల్లలకు పెండ్లిలకు ప్రతి మండల కేంద్రాలలో ఒక రూపాయికి ఫంక్షన్ హాల్ లు ఏర్పాటు చేస్తారని గెలిచిన వెంటనే ఈ కార్యక్రమాలు అమలు చేస్తారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు రైతు బంధు రైతు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు, మిషన్ భగీరథ, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు, వృదులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు కెసిఆర్ కిట్టు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బంధు, ఇలాంటి మరెన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో మండలం నుంచి 3 వేల మెజార్టీ అందిస్తామని ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి వెంకటరామిరెడ్డి మెజారిటీతో గెలిపించుకోవడం ఖాయమని తెలిపారు.

## జీలుగ విత్తనాల కోసం బారులు తీరిన రైతులు



**ప్రజాపక్షం/దుబ్బాక :** ఖరీఫ్ సీజన్ మొదలు కాకముందే జీలుగ విత్తనాల కోసం దుబ్బాకలో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. ఒక వైపు సేంద్రియ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలని చెబుతున్న అధికారులు ఆచరణ విషయానికి వచ్చేసరికి విత్తనాలను అందుబాటులో ఉంచడం లేదనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకతో పాటు పలు మండలాల్లో జీలుగ విత్తనాల కోసం అన్నదాతలు ప్రతినిత్యం అవస్థలు పడుతున్నారు. దుబ్బాకలోని ఆగ్రోస్ సెంటర్‌కు మంగళవారం ఒక లారీ జీలుగ విత్తనాలు రావడంతో సుమారు 500మంది రైతులు విత్తనాల కోసం తెల్లవారు జామున వచ్చి క్యూలో నిలబడ్డారు. జీలుగ విత్తనాల కొరత మూలంగా ఒక్కో రైతుకు ఒక్క బ్యాగు మాత్రమే ఇచ్చారు. దీంతో సరిపడా విత్తనాలు ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయానికి కావాల్సిన విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## అవినీతి అధికారుల మీద చర్యలేవి...??



**ప్రజాపక్షం/కమలాపూర్ :** అవినీతిపరులకు కొమ్ముకాస్తున్న ఉన్నతాధికారులు గత కొద్ది రోజుల్లో కమలాపూర్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడివో కార్యాలయంలో జరుగుతున్న అవినీతి మీద ఆధారాలతో సహా బయట పడుతున్న ఉన్నతాధికారులు వారి మీద చర్యలు తీసుకోవడానికి జంకుతున్నారు. వారు చేసిన అవినీతిలో భాగం ఏమైనా ఉన్నతాధికారులకు కూడా ఉందా అని అనుమానం వస్తుందని, ప్రజలన్ని పీడించి డబ్బులు వసూలు చేస్తూ సర్టిఫికేట్ కో రేట్ కట్టి బహిరంగంగా అమ్ముకుంటున్న కూడా నిమ్మకు నీరెత్తనట్లు ఉన్నతాధికారులు ప్రవర్తిస్తున్నారు. ఇక్కడ ఉన్న అధికారులతో ఉన్నతాధికారులు ఏమైనా లబ్ధిపొందుతున్నారా, ఈ అవినీతితో ఇప్పటి వరకు శాఖపరమైన గాని ఇతర చర్యలను కూడా వారి మీద తీసుకోలేకుంటే కమలాపూర్ మండలంలో జరుగుతున్న అవినీతిని ఉన్నత అధికారులు ప్రోత్సహిస్తున్నారా..?? తప్పు చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున ప్రజలందరితో కలిసి న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు.

## యునేస్కో ఫీస్ మెసెంజర్ అవార్డుకు ఎన్నికైన గోక



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణానికి చెందిన వనప్రేమి పర్యావరణ వేత్త గోక రామస్వామి ప్రతిష్ఠాత్మకమైన యూనెస్కో ఫీస్ మేసెంజర్ అవార్డుకు యూనేస్కో సెక్రటరి జనరల్ యోగేష్ కులశ్రేష్ట ఎంపిక చేసినట్లు గోక రామస్వామి తెలిపారు. గత 40 సంవత్సరాలుగాయునేస్కో కార్యక్రమాలలో కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు సేవలందించారని, జూన్ 7, 8,9 తేదిలలో అస్సాం రాష్ట్రంలోని డిబ్రుగర్ లో జరిగే 18 వ అన్యూవల్ కాన్ఫరెన్స్ యునేస్కో గోవాకు ఫీస్ మేసెంజర్ అవార్డును ఆయనకు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. జూన్ 5న యూనైటెడ్ నేషన్ కాన్ఫరెన్స్ గౌహతిలో పాల్గొని జూన్ 7న డిబ్బగర్‌లో పాల్గొని పాల్గొననున్నట్లు తెలిపారు. ఈకాన్ఫరెన్స్ లో దేశంలోని 40మంది యూనెస్కో ప్రతినిధులు పాల్గొంటారని, తెలంగాణ నుండి ధర్మపురి రాజగోవింద్, గోక నాగేశ్వర్‌రావులకు కూడా ఆహ్వానం అందిందన్నారు. ఈ అవార్డుకు ఎంపిక చేసిన జాతీయ కార్యవర్గానికి గోక రామస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూనెస్కో ఫీజ్ మెసెంజర్ అవార్డుకు ఎంపికైన గోక రామస్వామిని నర్సంపేట స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు బెజ్జంకి ప్రభాకర్, బోయిన వెంకటస్వామిలు ప్రత్యేకంగా అభినందించారు.

## ధరణి ఆపరేటర్ లేదు... రిజిస్ట్రేషన్ ఎట్లా....???

**ప్రజాపక్షం/కమలాపూర్ :** ఇటీవల లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడ్డ తహశీల్దార్ మాధవి తో పాటు ధరణి ఆపరేటర్ రాకేష్ పట్టుబడ్డారు. భూమి రిజిస్ట్రేషన్ కోసం లేక హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి వచ్చి కమలాపూర్ తహశీల్దార్ కార్యాలయానికి ప్రదక్షిణలు చేస్తున్నారు. దీంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల తహశీల్దార్ కార్యాలయానికి 100 కిలోమీటర్ల నుంచి వచ్చిన రైతులు రోజుల తరబడి ఆపరేటర్ లేక రిజిస్ట్రేషన్ నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమెరికా వంటి దేశాలకు వెళ్ళాల్సిన వ్యక్తులు రిజిస్ట్రేషన్ కాక ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి కమలాపూర్ తహశీల్దార్ కార్యాలయానికి పర్మినెంట్ ఆపరేటర్‌ను నియమించకపోతే రైతులు ఆందోళన చేసే కార్యక్రమం చేపడతామని తెలిపారు.

## రెండు లక్షలమెజార్టీతో నీలం మధుదే విజయం

**ప్రజాపక్షం/కొడిపల్లి :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి నీలం మధు రెండు లక్షల మెజార్టీతో గెలుస్తారాని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ పాష తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం రోజు కొడిపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పూర్తిగా అమలు చేశారని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాష్ట్రంలో అధికారంలో తెచ్చారని రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త గ్రామంలలో మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు బీసీ బిడ్డను గెలుపునకు పనిచేశారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో మండలంలోని ప్రతి కార్యకర్త గ్రామాలలో మెజారిటీ కోసం కష్టపడి పనిచేయడం జరిగిందని మంచి మెజార్టీని అందిస్తామని స్పష్టం చేశారు.

## నర్సరీని సందర్శించిన ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ములుగు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జి అనసూయ ములుగు మండలం అబ్బాపురం గ్రామంలోని వివిధ నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీలోని మొక్కలు, కోకోపిట్, ఇతర సదుపాయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్సరీ యజమానులు నర్సరీ యాక్ట్ మార్గదర్శకాల ప్రకారం అన్ని రికార్డ్స్ నిర్వహించమని తెలిపారు. రైతులు నర్సరీ లైసెన్స్ ఉన్న నర్సరీలలోనే నారు కొనాలని తెలిపారు. అదేవిధంగా 45 రోజులలోపు మిరప నారును మాత్రమే పొలంలో నాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి వేణుమాధవ్, నర్సరీ యజమానులు బుస ప్రవీణ్, యార కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేస్తున్న జిల్లా స్థాయి శాఖ కార్యదర్శి పట్టణ కమిటీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని సీపీఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 2024, మే 31న, జూన్ 1వ తేదీన స్టేషన్‌ఘనపూర్ మండల కేంద్రంలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించబడుతుందన్నారు.రాజకీయ శిక్షణ తరగతులలో ప్రస్తుతం దేశంలో జరుగుతున్న రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులు చర్చించుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి కార్యకర్త సొంత పనికి ఇచ్చిన ప్రాధాన్యతను పార్టీకి ఇచ్చి రెండు రోజులు జరిగే శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, నక్క యాకయ్య, నల్లతీగల శ్రీనివాస్, ఎండీ షబానా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన చరిత్రకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి ఎన్‌టిఆర్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** తెలుగు సినిమా రంగాన్ని దేశ రాజకీయ రంగాన్ని మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి ఎన్టీ రామారావు అని టిడిపి14వ డివిజన్ అధ్యక్షుడు పాసికంటి రమేష్ అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ లో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను పాసికంటి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పిల్లలకు, కాలనీవాసులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి డివిజన్ ఉపాధ్యక్షుడు ముంద్రాతి శరత్, కార్యదర్శి లాసాని నర్సింగరావు, ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్ట నగేష్, కోశాధికారి ఆర్మూర్ కుమార్, ప్రతినిధులు ల్యాగల భిక్షపతి, ఈర్ల రాజు, ఓర్సు అంజయ్య, జమండ్లపురి కృష్ణమూర్తి, తొటి వీరమల్లు, డాక్టర్ రాజేందర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రో సెంటర్లలో విత్తనాలు కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నంది గామ గ్రామంలో మంగళవారం రోజున ఏడిఏ వసంత సుగుణ రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వానకాలం సీజన్ కి సంబంధించి రైతులు విత్తనాలు కొనేటప్పుడు అధికృత లైసెన్సు డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనాలి అని తెలిపారు. వాటికి సంబంధించిన బిల్లు రసీదును పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రంగా పెట్టుకోవాలని అదేవిధంగా గ్రామాలలో ఇతర వ్యక్తులు వచ్చి విత్తనాలు అమ్మినప్పుడు కొనుగోలు చేయవద్దని, అలాగే విడి విత్తనాలు కూడా కొనవద్దని తెలియజేసారు. పలు విత్తన డీలర్స్ అవుట్‌లెట్‌లను కూడా సందర్శించడం జరిగింది. అదేవిధంగా డీలర్‌కి ప్రతి రోజు రైతుకు విత్తన అమ్మకాల వారిగా నమోదు చేయాలని పేర్కొనడం జరిగింది. ప్రతి రైతుకి అమ్మిన వివరాలు కూడా ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారికి అందించాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కావేరి, వయాగ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మైనింగ్ పర్మిషన్ పేరుతో అక్రమ మట్టి దందా



## అక్రమ వ్యాపారంపై చోద్యం చూస్తున్న మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు

### మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలంటున్న మండల ప్రజలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** మండలంలో మైనింగ్ పర్మిషన్ పేరుతో ప్రైవేట్ వారికి మట్టిని అమ్ముకుంటూ రాత్రి, పగలు అనే తేడా లేకుండా టిప్పర్‌తో అక్రమంగా మొరం, మట్టిని తరలిస్తూ అక్రమ వ్యాపారం ద్వారా లక్షలు గడిస్తూ దర్జాగా తిరుగుతున్నా మట్టి మాఫియాపై జిల్లా మైనింగ్, రెవెన్యూ, పోలీసులు, ఇరిగేషన్ అధికారులు ఎందుకు వీరిపై చర్యలు తీసుకోవడం లేదంటూ మండల ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ అక్రమ మట్టి దందాపై వివరాల్లోకి వెళితే మండలంలోని ఖిలాషాపురం గ్రామ శివారులోని కస్తూర్బా స్కూల్ దగ్గర హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి భూమిని కొనుగోలు చేశాడు. అయితే అది పెద్ద గుట్ట లాగా ఉండడంతో ముందుగా భూమిని చదును పేరుతో మట్టిని అదే భూమిలో పోసి లెవల్ చేయాలనుకుని కొంత వరకు లెవెల్ చేశాడు. మైనింగ్ పర్మిషన్ ఉండాలని అధికారులు చెప్పడంతో కొద్దిరోజులు పనులు ఆపిన వ్యక్తి మళ్లీ మైనింగ్ అధికారుల వద్దకు వెళ్లి అగ్రికల్చర్ పేరుతో సినరేజ్ డబ్బులు చెల్లించి మైనింగ అధికారుల వద్ద పర్మీషన్ తీసుకున్నాడు. కానీ ఇక్కడే అతనికి మట్టి అమ్మి సొమ్ము చేసుకోవాలన్న ఆశ మొదలంది. దీంతో స్థానికంగా ఉన్న అధికార పార్టీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి అండదండలతో మట్టి అక్రమ వ్యాపారానికి తెరలేపినట్లు తెలుస్తుంది. ఇంకేముంది ప్రైవేట్ వ్యక్తులకు ఒక రేట్ మాట్లాడుకుని తానుకొనుగోలు చేసిన భూమి వద్ద ఇటాచి సహాయంలో తీసిన మట్టిని పట్టపగలే టిప్పర్‌లను తెప్పించి దర్జాగా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు .ఎవరైనా అడిగితే అన్ని పర్మిషన్లు ఉన్నాయంటూ మైనింగ్ అధికారులు ఇచ్చిన పర్మిషన్ కాపీని చూపిస్తున్నాడు. మైనింగ్ అధికారులు మట్టిని అమ్ముకొని పర్మిషన్ ఎలా ఇస్తారంటూ కొందరు చర్చించుకుంటున్నారు. గత కొద్ది రోజులుగా టిప్పర్‌లతో మట్టిని తరలిస్తుండడంతో ప్రభుత్వం కోట్లు వెచ్చించి వేసిన రోడ్లనీ కుంగి గుంతలుగా మారి పాడైపోతున్నాయంటూ ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే మండలానికి చెందిన మరొక రేమో మైనింగ్ అధికారులు ఇచ్చిన వే బిల్ ఉందంటూ కుర్చపల్లి వద్ద గల కెనాల్ మట్టిని ఇప్పగూడెం మీదుగా మండలంలోని ప్రైవేట్ వ్యక్తులకు టిప్పర్‌కు ఒక ట్రిప్పుకు రూ.5వేల నుండి 6వేలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నా కూడా ఇరిగేషన్, మైనింగ్, పోలీసు అధికారులు వీరిని ఎందుకు కట్టడి చేయడం లేదంటూ అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. మరో విషయం ఏంటంటే కుర్చపల్లి కెనాల్ ఒక్కటే కాకుండా నారాయణపురం, జాఫర్‌గూడెం గ్రామాల వద్ద గల కెనాల్ కాలువ మట్టిని సైతం మట్టి మాఫియా వదలడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో ఇంత దర్జాగా మట్టి దందా జరుగుతున్నా అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి మట్టి మాఫియాపై ఉక్కు పాదం మోపి మట్టి దందాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

{మొదటిపేజీ తరువాయి}

పై సమగ్రంగా విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### స్పందించిన పోలీసులు..

ఈ మేరకు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిని కొత్తపేటకు చెందిన మున్సిఫ్ ప్రకాష్ వ్యవహారంపై జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, డీఎస్పీ తిరుపతి రావులు స్పందించారు. బయ్యారం సీఐ బి. రవికుమార్‌ను విచారించాలని వారు ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సీఐ రవికుమార్ కాంబోడియా దేశంలోని ఎంబసీ అధికారులను సంప్రదించారు. మున్సిఫ్ ప్రకాష్ అనే వ్యక్తి గురించి వాకబు చేయగా అక్కడ ప్రకాష్ క్షేమంగానే ఉన్నాడని తెలుసుకుని ఆయన కుటుంబసభ్యులకు సమాచారం అందించి వారికి స్వాంత న చేకూర్చారు. అక్కడి ఇండియన్ ఎంబసీలో పనిచేస్తున్న ఆందోజన్ అనే అధికారితో సీఐ మాట్లాడి ప్రకాష్ ఉన్నటువంటి ప్రాంతాన్ని తెలుసుకున్నారు. అంతే కాకుండా మున్సిఫ్ ప్రకాశ్‌తో కూడా మాట్లాడడం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రకాశ్ ప్రస్తుతం ఇండియన్ ఎంబసీ అధికారుల ఆధీనంలో ఉన్నట్లు ప్రకటించారు. అతను ప్రస్తుతం క్షేమంగా ఉన్నాడని , అతనిపై నమోదైన కేసుల విషయం తేలిన తర్వాత అతన్ని ఇండియాకు పంపిస్తారని వారు పేర్కొన్నారు. అయితే ఇక్కడ ప్రకాశ్ పడుతున్న చిత్రహింసలపై సోషల్ మీడియాలో విడుదలైన వీడియోలు సంచలనం కలగించాయి. అయితే పోలీసుల చొరవతో అక్కడ ప్రకాశ్‌పై ఎందుకు కేసులు నమోదు అయ్యాయో వాటి వివరాలు కూడా త్వరలోనే వెల్లడైయ్యే అవకాశాలున్నాయి. మొత్తంమీద అతను క్షేమంగానే ఉన్నాడనే సమాచారం కొత్తపేట గ్రామస్తులు, అతని బంధువులకు ఎంతో ఊరటనిచ్చింది.

## జాతీయ రహదారిపై బొగ్గులారీ బోల్తా



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** సిరి కాటన్ మిల్ ముందు ఓ బొగ్గు లారీ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. భూపాలపల్లి నుండి హైదరాబాద్ వైపు బొగ్గు లోడ్‌తో వెల్తున్న లారీ మండల కేంద్రంలోని సిరి కాటన్ మిల్ వద్దకు చేరుకోగానే ఒక్కసారిగా ముందు టైరు పేలి అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్ కృష్ణారావు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వెంటనే పోలీసులు చర్యలు చేపట్టారు.

## కోళ్ల ఫారం నిర్మాణంతో తండాకు ముప్పు



**ప్రజాపక్షం/రాయపర్తి :** కోళ్ల ఫామ్ నిర్మాణంతో భవిష్యత్తులో తండాకు ముప్పు వాటిల్లుతుందని వెంటనే కోళ్ల ఫామ్ నిర్మాణాన్ని నిలిపివేయాలని తండా వాసులు మంగళవారం పంచాయతి కార్యదర్శి భూక్యా మహేందర్ కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని పన్యానాయక్ తండాకు సమీపంలో పారిశ్రామిక వేత్త చిత్తలూరి సతీష్ నిర్మిస్తున్న భారీ కోళ్ల ఫామ్ నిర్మాణాని వేంటనే నిలిపి వేయాలని తండా వాసులు వీధుల గుండా ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. కోళ్ల ఫారాల వల్ల ప్రమాదం పొంచి ఉందని, అందులో నుంచి వచ్చే వ్యర్థాల ద్వారా గాలి, నేల, నీరు కాలుష్యమై పర్యావరణం దెబ్బతింటుందని తండా ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని అందుకే ఈ కోళ్ల ఫారాన్ని కట్టకూడదని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ నుంచి ఎటువంటి పరిమిషన్ తీసుకోకుండా, ప్రభుత్వ కనీస నిబంధనలను పాటించకుండా నిర్మిస్తున్న ఈ కోళ్ల ఫారాన్ని వెంటనే నిలిపివేయాలని, ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు ఈ కోళ్ల ఫారాన్ని రద్దు చేయాలని వేడుకున్నారు. లేనియెడల కోళ్ల ఫామ్ మూసివేసే వరకు పోరాడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ భూక్యా వెంకట్రాం, మాజీ ఎంపిటిసి భూక్యా క్రాంతి, నాయకులు డాక్టర్ భూక్యా రాజారాం నాయక్, భూక్యా రాజు, బదావత్ వీరన్న, భూక్యా కమల్ సింగ్, మూడు బాలాజీ, భూక్యా రవి, భూక్యా యాకు, భూక్యా నరసింహ, మాళోత్ సురేందర్, ఆంగోతు వెంకన్న, నూనావత్ స్వామి, భూక్యా లక్ష్మి, సుగుణమ్మ, రంజిత పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్‌టిఆర్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన ఘనుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని టిడిపి భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మొక్కిరాల జనార్ధన్ రావు అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నియోజకవర్గ ఇంచార్జి మొకిరాల జనార్ధన్ రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మొకిరాల జనార్ధన్ రావు మాట్లాడుతూ సినీ పరిశ్రమలో కథానాయకుడిగా ఎదురులేని మనిషి, రాజకీయాల్లో ప్రజానాయకునిగా తిరుగులేని మనిషి, వెరసి ఎన్టీఆర్ అంటే ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన అద్వితీయ చరితుడు, యుగపురుషుడని ఆయన కొనియాడారు. దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ సినిమా ప్రపంచంలో రారాజు గా తన కున్న ఖ్యాతిని వదులుకొని తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకై తెలుగువారి అభివృద్ధి కోసం పేదవాడికి కూడు, గూడు, బట్టను అందించే లక్ష్యంతోనే 42 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఈ 42సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తెలుగువారి కోసం నిలబడి పార్టీ ఏర్పాటు లక్ష్యాలు సాధించే దిశలో అంకితభావాన్ని చూపెట్టుకుందని పేర్కొన్నారు. జాతీయ రాజకీయాలలో ఎన్టీఆర్ తీసుకొని వచ్చిన రాజకీయ, సామాజిక, ఆర్థిక విధానాల ఫలాలు తెలంగాణలో సైతం నేటితరం అనుభవిస్తున్నదను తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మాచర్ల నగేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు దూడపాక సాంబయ్య, తెలుగు యువత రాష్ట్ర నాయకులు పొల్లుణ, శ్రీను పాల్గొన్నారు.

## బియ్యం వితరణ

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** మండలంలోని నేలపోగుల గ్రామానికి చెందిన గైని సోమక్క, సముద్రాల గౌరమ్మలు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా రెండు కుటుంబాలను సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి దళిత రత్న, నేలపోగుల ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్, నాయకులు పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాని భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబాలకు ఆర్థిక సహాయంగా ఒక్కో కుటుంబానికి 100+100 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, మాజీ వార్డు సభ్యులు గుగ్గిళ్ల యాగలక్ష్మి , అబ్బ సాయిలు, కార్యదర్శి గొలనుకొండ నాగరాజు, కోశాధికారి బాకి అశోక్, గుగ్గిళ్ల ప్రభాకర్, గుగ్గిళ్ల నాగరాజు, యూత్ నాయకులు నోముల రజనీ కాంత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవమ్ సందర్భంగా 15 నుండి 45 సంవత్సరాల లోపు స్త్రీ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ రుతుస్రావ పరిశుభ్రత దినాన్ని పాటించడం వల్ల వ్యక్తులు వారి కాలానికి సంబంధించిన సవాళ్లను అధిగమించడంలో సహాయపడవచ్చునని అన్నారు. ప్రతి సంవత్సరం మే 28న,రుతుస్రావ ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, రుతుక్రమ ఉత్పత్తుల యొక్క సముచిత వినియోగం మరియు రుతుస్రావంలో ఉన్న స్త్రీలను అపోహలకు గురిచేసే మరియు ఆరోగ్య సమస్యలకు దారి తీసే పరిస్థితుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. స్రావ రుతు స్రావ పరిశుభ్రత అనేది స్త్రీలు, కౌమార దశలోని బాలికలకు, రుతుక్రమం వచ్చే వ్యక్తుల గౌరవానికి ప్రతీక దురదృష్టవశాత్తూ,సామాజిక కట్టుబాట్లు,అపోహలు, సరైన రుతుస్రావ పరిశుభ్రత జ్ఞానం అందుబాటులో లేకపోవడం వల్ల, భారతదేశంలో చాలా మంది వారి రుతుక్రమ సమయంలో సవాళ్లను ఎదురుకుంటున్నారని తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల గ్రామంలో చేనేత కుటుంబానికి చెందిన దుంప సుధాకర్ కుమారుడు సాయి చరణ్ (14), అక్క చిట్యాల మండలం వెంకట్రావు పల్లి గ్రామ నివాసురాలు రామలక్ష్మి(55) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడం అత్యంత బాధాకరమని సిపిఐ రాష్ట్ర నాయకులు, పిడిసిల్ల గ్రామ మాజీ సర్పంచ్ తాటిపాముల వెంకట్రాములు ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. తీగపై బట్టలు ఆరవేస్తుంటే విద్యుత్ షాక్ ప్రమాదంలో ఇద్దరు అమ్మమ్మ, మనవడు మృతి చెందడం విషాదకరం. శోక సంద్రంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న అత్యంత నిరుపేదలైన ఆ రెండు కుటుంబాలవారికి 20 లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేసియో చెల్లించి ఆదుకోవాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మల్లూరు గుట్ట జాతరను విజయవంతం చేసిన పోలీస్ శాఖ



**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలంలో శ్రీ హేమాచల లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు మే 19 నుండి 28 మంగళవారం వరకు 9 రోజులపాటు జాతరలో చిన్నచిన్న సమస్యలు తప్ప పెద్దగా అవంచనియా సంఘటనలు జరుగకుండా ప్రతిరోజు మల్లూరు గుట్టను ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాలతో ఎఎస్పి గితే మహేష్ బాబా సాహెబ్ సిఐ మండల రాజు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ గోదారి రవికుమార్ నిత్యం పోలీస్ వారి పర్యవేక్షణలో మల్లూరు గుట్టపై డేగ కన్ను వేసి జాతరకు వచ్చే పోయే భక్తులకు క్యూ లైన్ మంచినీటి సౌకర్యం మరుగు దొడ్లు వాహన పార్కింగ్ దొంగల బెడద నుంచి గుట్టపైన అసాంఘిక కార్యపాలు పాల్పడకుండా భక్తులను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని సుచనలు చేస్తూ జాతరకు వచ్చే పోయే వాహనాలను తనిఖీలు చేస్తూ తన పోలీస్ సిబ్బంది తో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జాతరలో స్వామి దర్శనం కల్పించినందుకు స్థానిక ఎస్ఐ రవికుమార్‌ని పోలీస్ సిబ్బందిని భక్తులు దుకాణదార్లు ప్రజలు పోలీస్ శాఖ భేష్ అని కొనియాడారు.

## రైతులు నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/వాజేడు :** రైతులు నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి జి నరసింహారావు అన్నారు. మండలంలోని రైతువేదిక వ్యవసాయ విస్తరణ అధికారి ఎం హరీష్ ఆధ్వర్యంలో విత్తనాలపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఏవో నరసింహారావు పాల్గొని మాట్లాడారు. రైతులు అధికృత డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, కొత్త విత్తనాలకు తప్పనిసరిగా రసీదు పొందాలని, అట్టి రసీదు, విత్తన ప్యాకెట్ లేదా ప్యాకెట్‌ను వానాకాలం పంట కోత అయ్యే వరకు జాగ్రత్తగా దాచుకోవాలని, లూజు సంచులలో లేదా ప్రయివేట్ వాహనాలలో వచ్చి ఎవరైనా విత్తనాలు అమ్మినట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారులు లేదా పోలీసులకు వెంటనే తెలియపరచాలని, విత్తన ప్యాకెట్లపై లాట్ నెంబర్, గడుపు తేదీలను సరి చూసుకోవాలని, గడువు ముగిసిన విత్తనాలను కొనవద్దని సూచించారు. అలాగే మండలంలోని విత్తన డీలర్లు స్టాక్ బోర్డు నందు సరుకు వివరాలను పొందుపరచాలని, ఎంఆర్‌పి ధరకు మించి విత్తనాలను అమ్మితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వాజేడు నందు జీలుగ విత్తనాలు అభిస్తున్నాయని, రైతులు పట్టాదారు పాస్ బుక్ సమర్పించి విత్తనాలను కొనుక్కోవచ్చని, ఒక బస్తాకు రూ.1116 చెల్లించి కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ధాన్యం కొనుగోలు విషయంలో మరింత వేగం పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం మండలంలోని చిన్నగొట్టిముక్కుల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన తహసీల్దార్ శ్రీనివాసచారితో కలిసి పరిశీలించడం జరిగినది. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు మొదలైనందున రైతులకు ఇబ్బందులు లేకుండా కొలుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి తేమ శాతాన్ని పరిశీలిస్తూ రైస్ మిల్లులకు తరలించాలని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత లేదని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఏవైనా సమస్యలు ఉంటే వాట్సప్ ద్వారా తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని మండల అధికారులకు ఆయన సూచించారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం రైస్ మిల్లులకు తరలించారు అని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బాలమని నరేందర్, పిఏసిఎస్ సీఈవో మధు యాదవ్, ఐకెపి సిసి సరిత, డీలర్ పాపయ్య చారి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో వేగం పెంచండి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో వేగం పెంచాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో కమిషనరన్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వరంగల్ పరిధికి సంబంధించి ఏఈల వారిగా ఇప్పటి వరకు పూర్తయిన నిర్మాణంలో ఉన్న పనుల స్థితిగతులను డిఈలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పరిధిలో గల పాఠశాలల్లో పనులలో వేగం పెరగాల్సిన అవసరం ఉందని ప్రధానంగా స్కూల్‌లలో త్రాగునీటి వసతులు ఏర్పాటువంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందుగా పూర్తి చేయాలని ముందుగా మైనర్ సంబంధిత పనులను పూర్తి చేసి మేజర్ పనులపై దృష్టి సారించాలని పాఠశాలల్లో టాయిలెట్ నిర్మాణ సంబంధిత పనులు మినహా మిగతా పనులన్ని ఈ నెల 31లోగా పూర్తి చేయాలని పనులను వేగంగా పూర్తి చేయడానికి లేబర్ సంఖ్యను పెంచి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ కృష్ణరావు, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, డిఈలు రవికుమార్, సంతోష్‌బాబు, సారంగం, రంగారావు, రవికిరణ్ పాల్గొన్నారు.

# నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ పరిజ్ఞానం పెంచుకోవాలి




ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** జూలై 1 నుండి అమలయ్యే నూతన చట్టాల గురించి వర్క్ షాప్ ఆన్ న్యూ క్రిమినల్ లా(ఎన్సిఎల్) మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో శిక్షణ కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కానిస్టేబుల్ నుండి ఉన్నత అధికారుల వరకు విడతలవారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత ( బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యా అధినియం (బిఎస్ఏ)2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1 నుండి అమలులోకి రానున్నాయని, ఈ నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి. తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారని అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజాభద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కొరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని సూచించారు. ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష వేయడం పాటు బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి పెడతాయన్నారు. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ, న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా "అందరికీ న్యాయం అందించడం" పై దృష్టి సారించనున్నాయి. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21, 2023న పార్లమెంట్ ఆమోదం లభించిందని, అలాగే గౌరవనీయులైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 25, 2023న సమ్మతిని ఇవ్వడం జరిగిందన్నారు. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణ, విచారణను సమర్థవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని చెప్పుకొచ్చారు. క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి, అవసరాలకు అనుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను కొత్త, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం చుట్టూ జరుగుతున్న నేరాల గురించి ఎస్పీ క్లుప్తంగా వివరించారు. వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డిఎస్పీ నుండి కానిస్టేబుల్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇట్టి శిక్షణ గంద్రతి మోహన్ డిఎస్పీ ఫంక్షన్ వర్టికల్స్ నేత్రత్వంలో సీఐ డి.సి.ఆర్.బి సత్యనారాయణ ఉపేందర్ సీఐ డోర్నకల్, ఎస్.ఐ రమాదేవి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్సీ జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐపీఎస్ చేతన్ పండరే, టౌన్ డిఎస్సీ తిరుపతి రావు, సీఐ పాల్గొన్నారు.

## సానిటరీ ఇన్‌స్పెక్టర్లకు లోతట్టు ప్రాంతాలపై అవగాహన అవసరం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** రానున్న వర్షాకాలం నేపథ్యంలో సానిటరీ ఇన్స్‌స్పెక్టర్‌లకు నగర వ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంతాలపై సంపూర్ణ అవగాహన ఉండాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్‌హాల్‌లో సానిటరీ ఇన్స్‌స్పెక్టర్లతో జరిగిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఐటీ నిపుణులు గూగుల్ ఎర్త్ మ్యాప్ ద్వారా నగరంలో ముంపుకు గురయ్యే ప్రాంతాలను దృశ్య మాధ్యమం ద్వారా ప్రదర్శించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా 66వ డివిజన్‌లకు చెందిన సానిటరీ ఇన్స్‌స్పెక్టర్లకు వారికి కేటాయించిన డివిజన్‌లలో ముంపునకు గురయ్యే ప్రాంతాలపై పూర్తి పరిజ్ఞానం ఉండాలని, అట్టి సమస్యలకు పరిష్కారాన్ని చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలని, సామర్థ్యం మేరకు నిర్మించని డ్రైన్‌ల సమాచారాన్ని అందించాలని, వర్షాలు కురిసే క్రమంలో నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైన్‌లు పొంగడానికి గల కారణాలు అన్వేషించాలని, అట్టి సమాచారాన్ని గూగుల్ మ్యాప్ ద్వారా సేకరించి అందజేయాలని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో గార్బేజి డంపింగ్ అనుకున్న స్థాయిలో జరగడం లేదని అనధికారిక డంపింగ్ చేస్తే గుర్తించి పెనాల్టీలు విధించాలని, ప్రతి నిత్యం ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం 3 దఫాలుగా డంపింగ్ జరగాలని, డ్రైన్‌లలో డిసిల్టింగ్ జరిగేలా చూడాలని, ఫాగింగ సక్రమంగా జరిగేలా ఎస్ఐలు పర్యవేక్షణ జరపాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్లు సాంబయ్య, నరేందర్, భాస్కర్‌లతో పాటు శానిసరీ ఇన్స్‌స్పెక్టర్లు ఐటి నిపుణులు శ్రీనివాస్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా రబీ పంట కోతలు



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** దేశానికి రైతే వెన్నుముక రైతు లేని రాజ్యం లేదు, రైతు పండించిన పంట దేశంలో ప్రజలకు ఆకలి తీరుస్తుంది కానీ ములుగు జిల్లాలో జోరుగా రబీ పంట కోతలు సాగుతున్నాయి. కానీ వరుణుడు రైతులను బెదిరిస్తూ ఉండడం వలన ఆరుగాలం కష్టచేసి నారు పోసినప్పుడు నుండి చివరి దశ వరకు లక్షల్లో పెట్టుబడి పెట్టి చేతికి వచ్చిన సమయంలో మబ్బులు వస్తూ రైతులను బెదిరిస్తుంది. రికార్డు తినే డొక్కాడే రైతులకు పంట చేతికి వస్తుందో రాదేమోనని రైతులు భయపడుతున్నారు. వర్షాలకు తడిచిన వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులను ఇబ్బంది చేయకుండా ఉండాలని సంబంధిత అధికారులు రైతులకు ఎలాంటి కటింగ్‌లు లేకుండా వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు అంటున్నారు. కొనుగోలు కేంద్రాలలో వచ్చిన ధాన్యాన్ని ఎక్కువ రోజులు ఉండకుండా వెంటనే కాంటాల ద్వారా వరి ధాన్యాన్ని లారీల ద్వారా పంపాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో దాదాపు 10 నుండి 15 రోజుల నుండి రబీ పంటల కోతలు జరుగుతున్నాయి. వర్షాలు పడకుండా ఉండాలని రైతులు వేడుకుంటున్నారు. వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి పంపియ్యాలని రైతులు అంటున్నారు.

## రుతుస్రావ సమయంలో తప్పక జాగ్రత్తలు వహించాలి



**ప్రజాపక్షం/మహాబాబాబాద్ ప్రతినిధి :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంహెచ్ఓ జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ అంబరీష ఆద్వర్యములో అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధి లో రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవము పైన 15 నుండి 49 సంవత్సరాల లోపు స్త్రీలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. రుతుస్రావ పరిశుభ్రత దినాన్ని పాటించడం వల్ల వ్యక్తులు వారి రుతు కాలానికి సంబంధించిన సవాళ్లను అధిగమించడంలో సహాయపడవచ్చునని ప్రతి సంవత్సరం మే 28న, రుతుస్రావ ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, రుతుక్రమ ఉత్పత్తుల యొక్క సముచిత వినియోగం, రుతుస్రావంలో ఉన్న స్త్రీలను అపోహలకు గురిచేసే, ఆరోగ్య సమస్యలకు దారితీసే పరిస్థితుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు.

## దాడికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** గత మూడు రోజుల క్రితం రామాయంపేటలో కౌన్సిలర్ బిఆర్ఎస్ అధ్యక్షులు బెజవాడ నాగరాజు పై పెట్రోల్ పోసి దాడి చేసిన సంఘటనకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. వారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో ముత్యం రెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత కక్షల వలన దాడి జరిగిందని ఆర్థిక లావాదేవీల విషయంలో గొడవ జరిగిందని ఆ గొడవకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని మేము కూడా కోరుతున్నామన్నారు. దాడులను ఎవరు ప్రోత్సహించరని అది మంచి పద్ధతి కాదన్నారు. ఏ పార్టీ వారైనా సరే దాడులు చేయడం సరికాదన్నారు. బిఆర్ఎస్ నాయకులు కావాలని కాంగ్రెస్ పార్టీని బదనాం చేస్తున్నారన్నారు. నిందితుడు పోచమ్మ గణేష్ బిఆర్ఎస్ పార్టీలో పనిచేసిన వ్యక్తి ,బిజెపిలోకి మారడం కూడా జరిగిందని, చివర సారిగా కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం కూడా ఇటువంటి దాడి చేసిన వారికి సపోర్ట్ చేయదన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావుకి మంత్రి పదవి వస్తుందని అక్కస్తోనే కావాలనే కాంగ్రెస్ పార్టీపై బదనాం లేపుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, మారుతి, వెంకటేష్ గౌడ్, వినోద్, శ్రీనివాస్, మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.

## సీఎం సలహాదారుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహారాల ప్రధాన సలహాదారుడు నరేందర్‌రెడ్డిని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు దర్పల్లి చంద్రం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి పనులను అడ్డుకున్నారని బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రాచారం చేస్తున్నారని నరేందర్ రెడ్డికి తెలిపారు.

అనంతరం నరేందర్ రెడ్డి స్పందిస్తు అసంపూర్తిగా నిలిచి పోయిన అభివృద్ధి పనులు త్వరలోనే పున ః ప్రారంభమవుతాయని బరోసా ఇచ్చారు.